


## గ్రేడింగ్ కండిషన్‌లో జాగ్రత్తలు పాటించాలి



**మర్రిపాడు,ఏప్రిల్18ప్రభాతవార్త:** మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని మంగళవారం దక్షిణ తేలిక నేలల ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పలొగాకు పంటకు మంచి ధరలు ఇచ్చి ఆదుకోవాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. పొగాకుబేళ్ళలో నెమ్ము లేకుండా ఇతరేతర అన్య పదార్థాలు , ప్లాస్టిక్ వంటివి లేకుండా చూసుకోవాలన్నారు. గ్రేడింగ్ కండిషన్ విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు పొగాకు ముక్క, బేళ్ళ వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద నమోదు చేయించుకోవాలని తెలిపారు. పొగాకు ముక్క, బిట్స్ ఒక బ్యారన్‌కు 500కిలోలు మాత్రమే అనుమతించబడిందని, రెగ్యులర్ అమ్మకపు కోటాలో కలవద్దని, పూర్తి అదనపు కోటాగా పరిగణించ బడిందన్నారు. మొదటి కోటా అమ్మిన వాళ్ళు తమ వద్ద ఉన్న పొగాకు ముక్కను శుక్రవారం రెండవ కోటాలో పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పొగాకు బోర్డు ఇన్‌చార్జ్ వేలం నిర్వహణాధికారి ఎం.కిరణ్, కలిగిరి పొగాకుబోర్డు వేలం నిర్వహణాధికారి వి.మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీని కలసిన పలువులు ప్రముఖులు



**నెల్లూరుక్రైమ్,ఏప్రిల్18,ప్రభాతవార్త:** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి డాక్టర్ కె తిరుమలేశ్వరరెడ్డిని జిల్లాపరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ,వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయ కుమార్‌రెడ్డి,నెల్లూరు నగర జనసేన అభ్యర్ధి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి,నెల్లూరు నగర జనసేనపార్టీ అధ్యక్షుడు దుగ్గిశెట్టి విజయ్‌బాబు,నగర కార్యదర్శి గాదంశెట్టి వెంకటేష్, తదితరులు వేర్వేరుగా కలసి పుష్పగుచ్చం అందించి అభినందించారు.ఈసందర్భంగ వారు ఎస్.పితో జిల్లాలోని శాంతి భద్రతలగూర్చి చర్చించారు.

## విద్యార్థులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు



**ముత్తుకూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త** విద్యార్థి దశ నుంచి పిల్లలు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అఫీసర్ సుధీర్‌బాబు అన్నారు.మంగళవారం ముత్తుకూరు మండలంలోని బలిజపాలెం ఎలిమెంటరీ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల ఎంపీడీవో ప్రత్యూష మండల ఎంపీపీ గంగవరం సుగుణ,ఎంఈఓ మధుసూధన్‌రావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి నుంచి కష్టపడి చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధికమించవచ్చునని అన్నారు.మేంకూడా కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చామని తెలిపారు.మీ భవిష్యత్తు బంగారు బాట అవ్వాలంటే ఇప్పుడు నుంచికష్టపడి చదివి ఉన్నతస్థాయి పోవాలన్నారు.మీ తల్లిదండ్రులకు మీరు చదువుకున్న స్కూలుకు మంచి పేరుతీసుకురావాలన్నారు.ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి చాలా కృషి చేస్తుందని ఆయన అన్నారు.బృంది ప్రతినిధి ధనుంజయ్,అంగన్వాడీ సూపర్ లలితాంబ,ప్రధానోపాధ్యాయుడు కృష్ణకుమార్,ఉపాధ్యాయురాలు పర్వీన్‌తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పీలో అధికారులతో సమీక్షా సమావేశం



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్18,ప్రభాతవార్త** మంగళవారం నూతన్ జిల్లా పరిషత్ సమావేశామందిరంలో జడ్‌పీచైర్‌పర్సన్ అనం అరుణమ్మ అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు. మండల,సచివాలయం స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలను స్థానిక సిబ్బంది ఈమ స్వంత ఇల్లుగా భావించి శుభ్రంగా పచ్చదనంతో మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రతి ఒక్కరికీ అందించే మహత్తర కార్యంలో అందరూ సమన్వయంతో పని చేయాన్నారు.జడ్‌పీ సీఈవో భూపతి చిరంజీవి నిరంతర కృషితో మన నెల్లూరు జిల్లా పరిషత్ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా పలు అవార్డులు సాధించడం చాలా అనందంగా ఉంది అన్నారు.

## బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్న వైసీపీ

**నెల్లూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీసీలను జగన్ ఓటు బ్యాంకులుగానే వాడుకున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి గురుమూర్తి ఆరోపించారు. మంగళవారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో గురుమూర్తి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కార్పొరేషన్ ద్వారా నిధులను సైతం జగన్ పక్కదారి మళ్ళించాడని గురుమూర్తి విమర్శించారు. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జోన్-4 బీసీ రౌండ్‌టేబుల్ సమావేశానికి పార్టీలకతీతంగా బీసీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేసి వైసీపీ చేస్తున్న మోసాలను ప్రజలకి తెలియచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రాష్ట్ర నాయకుడు గంజాం.రాఘవేంద్ర, చెంచలబాబుయాదవ్, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, అన్నం.దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత జగనన్నదే



**మర్రిపాడు,ఏప్రిల్18ప్రభాతవార్త:** గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలోని ఇర్లపాడు సచివాలయ పరిధిలోని పెగళ్ళపాడు గ్రామంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహజంచారు. వైఎస్‌ఆర్ సుజల పథకం కింద పెగళ్ళపాడుగ్రామంలో, ఎస్సీకాలనీల్లో వాటర్‌ప్లాంట్‌లను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడరతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం , అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అణగారిన వారిని అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్‌న్‌రెడ్డికి పుష్కలంగా ఉందన్నారు. జగనన్న ను మరోమారు ఆశీర్వదించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకర్యాక్రమంలో వైసిపిమండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మండల నాయకులు ఎం.లక్ష్మీరెడ్డి, కృష్ణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ ప్రణీత, శ్రీనివాసులు, స్థానిక నాయకులు చెవుల శ్రీనివాసులు, ఎం.కొండారెడ్డి, ఒ.శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేటును ఢీకొని వ్యక్తిమృతి

**నెల్లూరుక్రైమ్,ఏప్రిల్18,ప్రభాతవార్త:** నగరంలోని రైల్వేస్టేషన్‌కు సమీపదూరంలో పెన్నా రైల్వేగేటువద్ద తన ద్విచక్రవాహనంపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రైల్వేగేటుకు డీకొనడంతో వాహనదారుడి తలకు బలమైన రక్తగాయమైనట్లు సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ప్రథమ చికిత్స కొరకు ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అనంతరం మెరుగైన చికిత్సకొరకు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని వైద్యులు నిర్ధారించారు.నిర్లక్య డ్రైవింగ్‌కింద కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఇన్‌స్పెక్టర్ కె శ్రీనివాసాచారి తెలిపాడు.మృతుడు మల్లికార్జున(40)కోవూరు మండలం చినపడుగుపాడుకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు.

# గడపగడపకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమం



**మనుబోలు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమం వినూత్న, విశిష్టమైనదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్,ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో మంగళవారం గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని 6కోట్ల,10లక్షలతో పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి విలేఖర్లతో మాట్లాడారు.ప్రజల మధ్యకు ప్రజా ప్రతినిధులు వెళ్ళి సంక్షేమ పదకాలు అందుతున్నాయా ఆరాతీసి అధికారులను సమన్వయ పరచి అర్హులకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రతి గడపకు వెళ్ళి అర్హతవుండి పొరపాటున లబ్దిజరగని వారికి ఈపదకంద్వారా అందించడమే ఈపదక రూపకల్పన జరిగిందని అన్నారు.వయసు వుండి పెన్షన్ అందని వారికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ ఇస్తామన్నారు.గత ప్రభుత్వంలో లాగ చనిపోయినవారి స్థానంలో పెన్షన్ ఇచ్చే పద్ధతికాకుండ సంవత్సరంలో రెండుసార్లు కొత్త పెన్షన్‌లు అమలుచేస్తున్నామని కాకాణి తెలిపారు.వై.ఎస్.ఆర్ ఆసరా అందనివారికి జూన్‌లో రెండవ విడత వేస్తామన్నారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు సచివాలయ సిబ్బందికి అదికారపార్టీ నాయకులకు ఆయన ఈసందర్భంగ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంత్రి గ్రామంలోకి అడుగుపెట్టగానే సర్పంచ్ బందిల వేణుగోపాల్,వ్యవసాయ డైరెక్టర్ చందులూరు శ్రీనివాసులు,వై.సి.పి నాయకులు మన్నెమాల శ్రీనివాసులురెడ్డిలు పూలమాలలువేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి నేరుగా దళితవాడలో పర్యటించారు.పలుచోట్ల మంత్రికి బ్రహ్మరథం పట్టారు.అక్కడక్కడ మహిళలు హారతులుపట్టి దిష్టితీశారు.సర్పంచ్ బందిల వేణు నివాసంలో సర్పంచ్ భార్య మహిత సమక్షంలో మంత్రికి పూలుచల్లి ఇంట్లోకి ఆహ్వానించారు. మంత్రిని సర్పంచ్ వేణు శాలువాతో సత్కరించి దంపతు లిద్దరు జ్ఞాపికను మంత్రికి అందజేశారు. ఈకార్యక్రమంలో వై.సి.పి నాయకులు మన్నిమాల శ్రీనివాసులరెడ్డి,సర్పంచ్ బందిల వేణుగోపాల్, ఎం.పి.టి.సి గుండాల శిరీష. ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,డిప్యూటి తహసిల్‌దార్ బాలకోటమ్మ, ఎం.పి.డి.ఒ జి.వెంకటేశ్వర్లు,డి.ఇ సూర్యచంద్రశేఖర్, వై.సి.పి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి,సొసైటి ప్రసిడెంట్ మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి,ఇ.ఒ.పి.ఆర్.డి పుట్టా. వెంకటరమణయ్య,ఎ.సి శ్రీనివాస్,ఎ.పి.ఎం వనజాక్షి మనుబోలు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి,వై.సి.పి నేతలు వల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, మన్నెమాల సుదీర్‌రెడ్డి,మరుపూరు మోహన్‌నాయుడు,కూరపాటి మోహన్,ఉపసర్పంచ్ ఆవున తులసి రామ్ యాదవ్,ఆగ్రామ వై.సి.పి నాయకులు బట్టా. వేణు, గుండాల రమేష్,గుండాల.రాజారత్నం,బందెల.పద్మ,సి.సి జయమ్మ,వి.ఒ.ఎ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత రీసర్వే పకడ్బందీగా చేపట్టాలి



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్18, ప్రభాతవార్త** జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పథకం కింద జిల్లాలో రెండో విడత చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను పకడ్భందీగా చేపట్టాలని,తహశీల్దార్లు,మండల సర్వేయర్లదే పూర్తి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హరినారాయణ్ స్పష్టం చేశారు.మంగళవారం సాయ ంత్రం తిక్కన ప్రాంగణంలో రీసర్వే,పలు రెవెనూ అంశాలపై జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక,ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు,కావలి,ఆత్మకూరు,నెల్లూరు డివిజన్‌లలో మొదటి విడత రీసర్వే చేపట్టిన గ్రామాల్లో పనుల పురోగతిని డవిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమిలో సుమారు వందేళ్ల తర్వాత భూములకు హక్కు కల్పించడం,రక్షణ కల్పించడాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియను అత ్యధిక ప్రాధాన్యతనివ్వాలని,అధికారులు క్షేత్రస్థాయిలో రీసర్వే పనులు పురోగతిని పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు.రెండో విడతలో 62గ్రామాల్లో రీసర్వే చేపట్టినట్లు చెప్పారు. ప్రధానంగా రికార్డులను సిద్ధం చేయడం,అవసరమైన రెవెన్యూ పత్రాలను అందుబాటులో ఉంచుకోవడం,భూహక్కు పత్రాలను అందుబాటులో ఉంచుకోవడం,భూహక్కు పత్రాలను తయారు చేయడం,వెబ్‌లాండ్ 2.0లో నమోదు చేయడం,హద్దు రాళ్లనాటడం,సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపట్టడం వంటి ఆరు దశలపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడా ఇబ్బందులు లేకుండా రసర్వే పూర్తిచేయాలన్నారు.మొదటి విడత రీసర్వేకు ఎంపిక చేసిన 107గ్రామాలకు ఫైనల్ అర్‌ఓఆర్ పూర్తయిందని,ఈ రికార్డులను సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. 41569ఖాతాలకు గాను 28802 ఖాతాలు ప్రింటింగ్ అయ్యాయని,మిగిలినవి కూడా త్వరగా ప్రింటింగ్ చేయాలన్నారు.అలాగే 1,19,198 హద్దురాళ్లను రాగా,58,785రాళ్లను నాటడం జరిగిందని,ఇంకా 60413రాళ్ల నాటాల్సి ఉందన్నారు. మొదటి విడతలో వచ్చిన సమస్యలు రెండో విడతలో రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్టీఓ,డిఐలు, పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.నిర్ధేశిత గడువులోగా పనులను పూర్తిచేయాలన్నారు.రీసర్వే డీటీకి కేవలం పనులు మాత్రమే అప్పగించాలన్నారు.అలాగే చుక్కల భూములు సమస్యలు,స్మశాన వాటిక నిర్మాణం,అసైన్మెంట్ భూసమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.

**విద్యా,ఐసిడిఎస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా**

కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో వైద్యాధికారులు,ఐసిడిఎస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ యం.హరినారాయణ్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ విధానం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని,అదేవిధంగా ఆరోగ్యశ్రీలో వివిధ రకాల చికిత్సలను చేర్చి పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.పేదప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి వివిధ రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు.అందుకు తగ్గట్టుగా జిల్లాలోని వైద్యాధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్ధేశించిన పరిమితులలో ఎటువంటి పరిస్ధితులల్లోనూ జిల్లా వెనుకబడి ఉండకూడదన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయన్నారు.ఫివర్‌సర్వే,కోవిడ్ కేసులు,గర్భస్థ మహిళలకు అందుతున్న వైద్యం,కంటి వెలుగుపథకం పురోగతి తదితర వైద్య సంబంధ విషయాలపై కూలంలుషంగా సమీక్ష నిర్వహించారు.అదేవిధంగా వైద్యశాఖ ఉద్యోగులు ముఖ అధారిత హాజరు వందశాతం ఉండాలని సూచించారు.విధుల పట్ల నిర్లిప్తంగా ఉండే వైద్యాధికారులపై చర్యలు తప్పవన్నారు.గర్భస్థ మహిళల రిజిస్ట్రేషన్ విషయంలో వైద్యశాఖకు,ఐసిడియస్ వారికితేడా ఉండరాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ పెంచలయ్య,డిసిహెచ్‌ఎస్ రమేష్‌నాధ్,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ జిల్లా ఇంచార్జి డాక్టర్ దయాకర్,ఐసిడిఎస్‌పిడి సౌజన ,సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# పంట సేకరణా కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధరలు

**చేజర్ల,ఏప్రిల్18ప్రభాతవార్త:** మండలంలోని రైతులు పండించిన ఉద్యానవన ఉత్పత్తులకు సంబంధించి ఉద్యానశాఖ ఉత్పత్తుల కేంద్రం ద్వారామంచి గిట్టుబాటు ధరను పొందవచ్చని జిల్లా ఉద్యానశాఖాధికారి ఎం.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన చేజర్ల మండలం నూతక్కివారికండ్రికలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఉద్యాన ఉత్పత్తి సేకరణా కేంద్రాన్ని సందర్శించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పండ్లు, కూరగాయాలను ఈ కేంద్రాలకు చేర్చాలన్నారు. ఇక్కడ రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఉద్యానశాఖ నుంచి రైతులకు అందజేసే వివిధరకాల పథకాల గురించి అవగాహన కల్పించారు. మండలంలోని నిమ్మ, కూరగాయాల రైతులు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేందుకోసం ఈ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. మార్కెట్‌లో అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను అధిగమించి దేశంలోని అన్ని మార్కెట్ల రేటును ఇక్కడ చూసే వీలుందనా న్నరు. రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా వెసులుబాటు కల్పిస్తారన్నారు. ఏకేంద్రంలో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందో ఆ కేంద్రానికి తమ ఉత్పత్తులను అమ్ముకొని లాభాలు గడించవచ్చన్నారు. మార్కెట్ రేట్లకు అనుకూలంగా ఎగుమతులుంటాయని ఆయన పేర్కొన్నారు .ఈకార్యక్రమంలో ఎన్‌వి.కండ్రిక సర్పంచ్ తేళ్ళ వజ్రమ్మ, ఉద్యానవనాధికారి పి.లక్ష్మి , పెనుశిల రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులు పాల్గొన్నారు.



## జగనన్న శాశ్వత భూహక్కు రైతులకు ప్రయోజనం



**ముత్తుకూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పథకం రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా జయింట్ కలెక్టర్ కూర్మనాధ్ అన్నారు.మంగళవారం ముత్తుకూరు మండలంలోని వల్లూరు,మెల్లూరులో రైతులు పొలాలకు సంబంధించి హద్దు రాళ్ల వేస్తున్న పొలాలను అయన పరిశీలించారు.అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో రీసర్వే పనులు పురోగతి, గ్రామభూమి సరిహద్దు నిర్ధారించడం,భూమికి సంబంధించి వివరాలు సేకరించడం భూహక్కు పత్రాలు నాటడం మొదలైన రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రెవెన్యూ సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో ఈ సర్వే పనులు పరిశీలించి ఎక్కడ లోటుపాట్లు కాకుండా చర్యలు చేపట్టారు.రీసర్వే త్వరితగతిన పూర్తి చేసి భూములకు భైహక్కు పత్రాలు సకాలంలో అందించాలని ఆయన అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎల్ఓ హనుమాన్ ప్రసాద్,డిఐఓఎస్ శ్రీరామూర్తి,తహశీల్దార్ సురేష్‌బాబు, సర్వే డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మీ,సచివాలయ సర్వేలు చిన్న బ్రహ్మయ్య,అనిల్, ముజికిర్,మణిల్‌కుమార్‌రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కెపీసీ కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్18 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కెపీసీ జూనియర్ కళాశాలను మంగళవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చం ద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, నాడు నేడు పనులు జరుగుతున్న తీరులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అధ్యాపకులకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి కలవాలని వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిత్యం అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటామన్నారు. కాగా కెపీసీ కళాశాలకు వచ్చిన ఆయనను ఇంటర్ బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అదికారి టి.వరప్రసాద్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబులు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గురువయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు నిర్మాణ పనులు పరిశీలన



సైదాపురం ఏఫ్రిల్ 18 ప్రభాతవార్త: మంలకేంద్రమైన సైదాపురంలోని నాడు-నేడు పథకం ద్వారా జడ్పి ఉన్నత పాఠశాల,ఎంపిపిఎస్ పాఠశాల నిర్మాణ, మరమ్మత్తుల పనులను ఎంపిడిఓ ఎం వెంకటేశ్వర్లుమంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే క్రమంలో హైస్కూల్ నందు మూడు అదనపు గదుల నిర్మాణం పనులు ఎంపిపిఎస్ పాఠశాలలో గదులు,టాయిలేట్లు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లినేని ఆధ్వర్యంలో నేడు ఇఫ్తార్ విందు

**ఉదయగిరి ఏఫ్రిల్ 18 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో ఈనెల 19 వ తేది సాయింత్రం 6 గంటలకు మాజీ ఎమ్మేల్యేబొల్లినేని వెంకట రామారావు ఉదయగిరి నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు ఆత్మీయతతో ఉదయగిరిలోని చిన్నమసీదు ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మేల్యే కంభం విజయరామిరెడ్డి,జడ్పి చైర్మన్ చెంచలబాబుయాదవ్,మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ముస్లీం సోదరులందరు ఇఫ్తార్ విందులో పాల్గోనాలని వారు పిలుపునిచ్చారు.

## షూటింగ్ బాల్ జట్ల ఎంపిక



**బుచ్చి ఏప్రిల్, 18 ప్రభాతవార్త:** జిల్లా స్త్రీ పురుషుల షూటింగ్ బాల జట్ల ఎంపిక స్ధానిక బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలక్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భీమతాటి వెంకటరమణయ్య ఎంపికలు నిర్వహించారు జిల్లా షూటింగ్ బాల్వైస్ ప్రెసిడెంట్ మునికుమార్, పిఈటీలు ప్రదీప్, భరత్ ఎంపికలలో పాల్గోన్నారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22,23 తేదిలలో అనంతపురం జిల్లా రోళ్ళ గ్రామంలో జరుగు రాష్ట్ర స్ధాయి క్రీడా పోటీలలో పాల్గోంటారని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు ఆదిశేషగిరి, సంతోష్, కార్తిక్, సాయి,మనోహార్, శ్రీనాద్, విగ్నేష్, అరుణ్, అభిలాష్, గౌరిశంకర్, రాజేంద్ర, సందీప్, పవన్, ప్రసన్న అని వారు తెలిపారు.

## సమస్యలు పట్ల పట్టించుకోని విద్యుత్ అధికారులు

**ఉదయగిరి ఏఫ్రిల్ 18 ప్రభాతవార్త:** ఉదయగిరి మంలంలోని గండిపాళెం గ్రామంలోని బిసి కాలనీలో గత ఏడాది నుండి విద్యుత్ సౌకర్యం లేదని అక్కడ నివసిస్తు 15 కుటుంబాల వారు విదు్యత్శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత ఏడాది నుండి స్ధానిక నాయకుల ద్వారా శాసనసభ్యుల ద్వారా ఎన్ని సార్లు విద్యుత్శాఖ అదికారులకు తమ గోడు వెళ్ల బుచ్చుకున్న ఫలితం శూన్యమని అన్నారు.ఏటికేలకు స్ధానిక నాయకుల ద్వారా విద్యుత్శాక ఏఇ,ఏడిఇలకు విన్నవించగా ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోమని తెలిపారని అన్నారు. అప్లయ్ చేసి నెలలు గడుస్తు లైన్ అంచనాలు వేసి డిమాండ నోటీసు ఇవ్వడం లేదని వారు వాపోయారు. కార్యాలయానికి వెళితే క్యాంపులో ఉన్నారని పోన్లు చేస్తే ఎత్తడంలేది ఆరోపించారు.ప్రజల సమస్యల కోసం పోన్ సౌకర్యం కల్పిస్తు అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపకపోతే విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## టిడిపి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి



**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ తిరిగి విజయదుందుభి మోగించేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో మంగళవారం 6వ క్లస్టర్ ఇన్చార్జ్ ఉప్పాల వెంకట్రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కార్యకర్తలు పాటుపడాలన్నారు. వైసిపి వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి కార్యకర్త రోజుకు ఒక గంట పాటు పార్టీ కోసం పనిచేస్తే మన గెలుపు తధ్యమన్నారు. ఈ సమావేశంలో యూనిట్ ఇన్చార్జులు తుళ్ళూరు మల్లికార్జున, మర్రి రవి, జంపాని శ్రీనివాసులు, పులి సుధాకర్, ఉప్పాల మాలకొండయ్య, ఆలపాక రవి, నారుబోయిన దాసు, బూత్ కన్వీనర్లు ఉప్పాల వెంకయ్య,చిమ్మిలి మార్కేండేయులు, గంగపట్నం గోవిందరావు, బత్తల శ్రీను, దేగా శ్రీకాంత్, పులుసు రమేష్, ఉప్పాల నరసింహారావు,జరుగుమల్లి జయరావు, మందా చిన్నయ్య, పంతగాని వసంతరావు, సందు శీనయ్య, జంపాని కళ్యాణరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పాలన శిలాఫలకాల మయం...అభివృద్ధి శూన్యం



**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పాలనలో కావలి పట్టణంలో శిలాఫలకాలకే నేతలు పరిమితమయ్యారే తప్ప అభివృద్ధిని విస్మరించారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి విమర్శలు సంధించారు. కావలి పట్టణ 3వ వార్డులో వైసిపి వార్డు ఇన్చార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో మంగళవారం నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించారు. అనంతరం జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లారు. కరపత్రాలు అందజేశారు. సియం జగన్మోహన్రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కావలి పట్టణంలో,నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి తెలియజేశారు. టిడిపి నేతలు శిలాఫలకాలు వేయడం, తాము అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి స్టిక్కర్ వేసి రానున్న ఎన్నికలలో తిరిగి జగనన్నను సియంగా గద్దెనెక్కించి కావలి ఎమ్మెల్యేగా తనను మూడో సారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాల వేగవంతానికి పాటుపడాలి



**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలో జరుగుతున్న జగనన్న ఇళ్ళ నిర్మాణాల వేగవంతానికి సహకరించి పాటుపడాలని కావలి మున్సిపల్ ఇన్చార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు కోరారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సచివాలయాల కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇన్చార్జ్ కమిషనర్ మాట్లాడారు. హౌసింగ్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేయాలన్నారు. సచివాలయాల పరిధిలోని ఇళ్ళ లబ్దిదారుల్ని ప్రోత్సహిస్తూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా పాటుపడాలన్నారు. లక్ష్యాలను ఛేదించాలన్నారు. సచివాలయ కార్యదర్శులు మంచిపేరు తెచ్చుకోవాలన్నారు.

## ఆధార్ ప్రత్యేక క్యాంప్లను వినియోగించుకోండి

**చేజర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మండలంలో ఆధార్కార్డుల అప్డేషన్ కోసం ప్రత్యేక క్యాంప్లు నిర్వహించనున్నట్లు చేజర్ల ఇన్చార్జ్ ఎండిఓ డి.నారాయణ పేర్కొన్నారు. ఈనెల 18నుంచి 27లోగా ఆధార్ సమస్యలున్నవారు సరిచేయించుకోవడం , కొత్త ఆధార్లను పొందేందుకు అవసరమైన డాక్యుమెంట్లతో సచివాలయాల్లో చేయించుకోవాలని ఆయన సూచించారు. 19,20న తూర్పుపల్లి, నాగులవెలటూరు, చిత్తలూరు, 26,27న పాతపాడు, కాకివాయి, నూతక్కివారికండ్రిక గ్రామాల్లో ఈ ఆధార్ అప్డేషన్లు నిర్వహిస్తారన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

**చేజర్ల, ఏప్రిల్18ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన అన్ని సేవలను అందించాలని ఆత్మకూరు డిఎల్డిఓ రమణయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన కోటితీర్థం , వావిలేరు సచివాలయాలను సందర్శించారు. మండల కార్యాలయాల అధికారులు కార్యాలయాలకు చేరుకోవడం ఆలస్యమవుతుందని సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ ఉద్యోగులు ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ప్రతి సచివాలయ ఉద్యోగి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## శాంతనికేతన్ పాఠశాలలో నాణ్యాలు, కరెన్సీనోట్ల ఎగ్జిబిషన్



**అనంతసాగరం, ఏప్రిల్18ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్మీడియం హైస్కూల్లో కరసా ్పండెంట్ గోలి ప్రభాకర్ ఆధ్వర్యంలో పురాతన వస్తువులు, నాణేలు, కరెన్సీ నోట్లకు ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, ఎపి క్రీడల సంఘం డైరెక్టర్ కాలువ నర్సింహులు ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యనిర్వాహకులు ఎం.భాస్కర్రావ్ మాట్లాడుతూ నానమ్మ పొలంలో దొరికిన అర్థనాణ్యం నాకు స్పూర్తి అని అప్పటినుంచి తాను మొదలు పెట్టానన్నారు. విజయనగరం, హైదరాబాద్, కలకత్తా, గుంటూరు నగరాల్లో నివసించే ఎగ్జిబిషన్కి వెళ్ళి వివరాలు సేకరించాలన్నారు. 8వ తరగతి నుంచి నాణ్యాలను సేకరించేవాడనని, ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా బాధ్యతలు నిర్వహించిన తర్వాత జీతంలో 10శాతం వెచ్చించి దేశం నలుమూలలా తిరిగేవాడినన్నారు. నాణేల సేకరణకు సమయస్ఫూర్తి అవసరమన్నారు. ఈ ఎగ్జిబిషన్ఏర్పాటు చేసిన కరస్పాండెంట్ గోలి ప్రభాకర్కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

## గడపగడపలో ప్రజలు ఆరోపణ



**వలేటివారిపాలెం ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** లబ్దిదారులుకు ప్రభుత్వ ఫలాలు సకాలంలో అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులుపై కందుకూరు ఎమ్మెల్యే ఎం.మహీధర్రెడ్డి అసహనానికి గురైనారు. మంగళవారం మండలంలోని రోళ్లపాడు, లింగపాలెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ఉదయం 7.00గం॥ నుంచి మధ్యాహ్నం 2గం॥ వరకు రాజకీయాలకతీతంగా ఇంటింటికి తిరిగారు.ప్రభుత్వ సంక్షేమపధకాల పనితీరు మరియు సమస్యలపై ఆయన క్షేత్రస్ధాయిలో ప్రజలతో ముఖాముఖి చర్చించారు.పూర్తిస్ధాయిలో ప్రభుత్వ ఫలాలు సకాలంలో అందడం లేదని, సమస్యలు సైతం పరిష్కారానికి నోచకోవడంలేదని ఎమ్మెల్యేకి వివరించారు. దీంతో ఆయన సిబ్బంది పనితీరుపై ఆయన అసహనం వ్యక్తంచేశారు. మందలించారు.గడపగడపకు తిరిగిన అనంతరం ప్రజలు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులుకు సూచించారు. కరువు పనికి రానివ్వడంలేదని, పొదుపు గ్రూపులో తమకు తెలియకుండా ఆర్ధిక లావాదేవీలు నిర్వహించడమేమిటని అడిగినందుకు తమను గ్రూపునుంచి తొలగించారని, పొదుపు గ్రూపులో చేరాలని ఒకరు, సైడు కాలువులు లేక మురుగునీరు పోయే మార్గం లేదని,మూడు చక్రాల సైకలు ఇప్పించాలని,ఆరోగ్య శ్రీ పథకం అమలు కాలేదని, రేషన్కార్డులు ఇవ్వడంలేదని తదితర సమస్యలు సంబందిత సిబ్బంది సమక్షంలో ఎమ్మెల్యేకి వివరించారు.సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించాల్సిన సచివాలయ సిబ్బందికి ఆయా సమస్యలపై అవగాహనలేకపోవడం, పర్యవేక్షణాదికారులు సైతం సమస్యలు పట్టించుకోకపోవడం స్పష్టంగా కనిపించింది.దీంతో ఎమ్మెల్యే సంబందిత సిబ్బందిని, అధికారులును మందలించారు.పలు సమస్యలపై సచివాలయ కార్యదర్శి,వీఆర్వో,ఏపీఎం, ఏపీవో తదితరులను ఎమ్మెల్యే మందలించారు.ఏపీవో కార్యక్రమానికి సకాలంలో హాజరుకాకపోవడంతో ఆయనకు ఆబ్సెంటు వేయమన్నారు. అంగన్వాడీశాఖ పనితీరుపై అసహనం వ్యక్తంచేస్తూ సంబందిత సూపర్వైజర్ను కార్యక్రమం నుంచి వెళ్లిపొమ్మన్నారు.లింగపాలెంలో సైడు డ్రెయిన్స్మెరుగు పరచాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీడీవో రఫీక్ అహ్మద్, తహసిల్దార్ సుందరమ్మ, హౌసింగు ఏఈ శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ మధుబాబు,పీఆర్ ఏఈ గోపిచంద్రెడ్డి,ఎస్సై బి.బి.మహేంద్ర,ఏవో హేమంత్భరత్కుమార్, ఏపీఎం శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్,గట్టమనేని హరిబాబు,వీఆరవో అంజలికుమారి,వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు లక్ష్మినరసింహం,ఇంటూరి హరిబాబు,పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు,సంజీవరెడ్డి,కట్టా హనుమంతరావు,యాళ్ల శివకుమార్రెడ్డి,నాగిరెడ్డి వేణుగోపాలరెడ్డి,నాగిరెడ్డి శివరామిరెడ్డి,బాపతు మాలకొండారెడ్డి,పోలినేనిపాలెం వెంకటస్వామి, గుత్తా ఆంజనేయులు,కుంబాల క్రాంతి కుమార్,ఎల్లయిసీ మాల్యాద్రి,మర్రి అంజయ్య,పెగడా సుధాకర్, సర్పంచ్లు దేగా బుజ్జి,ఇరపని సతీష్, వింజం వెంకటేశ్వర్లు,వడ్లమూడి శ్రీనివాసులు,గొర్రెపాటిసురేష్,పోకూరు నుంచి జగదీష్బాబు,డీలరు లింగాబత్తిన మాలా ్యద్రి,సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద గిరిజన బాధితులకు అండగా జనసేన



**కొడవలూరు ఏఫ్రిల్18 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం వినాయక కాలనీలో కొద్ది రోజుల క్రితం అగ్ని ప్రమాదం కారణంగా సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాల బాధితులను జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి పరామర్శించి బాధితులు అడిగి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా కటుంబాలకు నిత్యావసరాలైన బియ్యం బస్తాలు, పప్పులు, కూరగాయలు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు మారుమూల ప్రాంతంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిసుతన్న గిరిజనులకు నేటికి ఆధార్ కార్డులు లేకపోవటం, అన్నీ అర్హతలు ఉండికూడా ప్రభుత్వ పధకాలు పొందలేకపోవటం భాదాకరమన్నారు. వీరిలో కొందరికి మా త్రం ఓటు కార్డులు ఉన్నాయని నాయకులు వీరిని ఓటు బ్యాంకులా వాడుకుని ప్రభుత్య సంక్షేమాలు అందే సమయంలో మాత్రం కారణాలు చెప్పి సంక్షేమానికి దూరం చేయటం విచారకరమన్నారు. వెంటనే వీరిని ఆదుకుని పక్కా ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. భాధితులకు న్యాయం జరిగే వరకు తాము తమ పార్టీ ఆధ ్వర్యంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు బద్దెపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్గౌడ్, సుయా, షారు, ఇబ్రహీం, మౌనేష్, షాజహాన్, కాసీఫ్, ఖుషి, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే చీఫ్ ఇంజనీరును కలిసి అర్జీ సమర్పించిన నళినీదేవి



**ఉలవపాడు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** ఉలవపాడు మండలంలోని చాగొల్లు-చాకిచర్ల గ్రామాల మద్య రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం విషయంలోరైల్వే ఉన్నతాధికారులు పరిసర గ్రామాల ప్రజలు మనోభావాలను పరిగణలోకి తీసుకుని పనులు చేపట్టేవిధంగాఆదేశించాలని కోరుతూ కందుకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఉన్నం నళినీదేవి మంగళవారం సికింద్రాబాద్లోని రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ అమిత్గోయరల్ను కలిసి వినతిపత్రం అందించారు.సుబ్బరాయుడు సత్రంగ్రామానికి ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నళినీదేవి అయనకు వివరించారు.సమస ్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్న నళినీదేవి ఈ సందర్భంగా చాగొల్లు,చాకిచర్ల,పెద్దపట్టపుపాలెం,సుబ్బరాయుడు సత్రం గ్రామాల ప్రజలు అందజేసిన అర్జీతో బిజెపి ఆధ్వర్యంలో కందుకూరు ప్రజల తరుపున విజ్ఞాపనపత్రాన్ని బేసి అమిత్గోయల్కు అందజేశారు.ఉలవపాడు రైల్వేస్టేషన్లో కూడా ఎక్స్ప్రెస్ రైళ్లు అదే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైల్వే చీఫ్ ఇంజనీర్ నిగియానాయక్కు తెలిపారు.

## నాడు-నేడు అబివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి



**కలువాయి ఏఫ్రిల్ 18 ప్రభాతవార్త :** నాడు-నేడు ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ఎప్పటిక ప్పుడు పనులు పరిశీలించాలని మండల అభివృద్ధి అదికారి ఎ.అప్పాజి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోరెండోవ విడత మనబడి నాడు-నేడు పనులపై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు క్లస్టర్ రిసోర్స్ పర్స న్లకుఇంజనీరింగ్ అసిస్టెంట్లకు విద్యా సంక్షేమ సహాయకులతో ఎంపిడిఓ ఆద్వర్యంలో అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి మార్కెటింగ్ ఏడి పి అనిత, ఎంఇఒ బాలకృష్ణారెడ్డి, డిఎల్డిఒ రమణయ్య,హౌసింగ్ ఏఇ మాదవ్రావు, మండల అసిస్టెంట్ ఇంజనీర్ పురుషోత్తమ్ ,ఎపిఎం సారా స్రవంతి, ఉపాధ్యాయులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిఆర్పిలు పాల్గోన్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి



**నెల్లూరుక్రైమ్,ఏప్రేల్18,ప్రభాతవార్తః** నగరంలోని మూడవ పట్టన పోలీస్ స్టేషన్ పరిధిలో నర్తకి సినిమా ధియేటర్ సమీపంలో (30) సంవత్సరాల వయస్సు కలిగినయువకుడు తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తశ్రావం అయినందున మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం బోగోలుకు చెందిన వినయ్కుయార్ స్తానక రంగనాయకులపేటలో నివాసముంటు నగరంలో కూలిపనులు చేసుకుంటు జీవనం సాగిస్తూ వుండేవాడు. ఈక్రమంలోనే మంగళవారం తెల్లవారుజామున స్తానికులు సమాచరంమేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం పడివున్న పరిస్థితినిబట్టి అధికమద్యం సేవించి కిందపడిమరణించాడా,లేక ఎవరైనా హత్యచేసి ఇక్కడ పడవేశార అనే కోణంలో కేసునమోదుచేసుకొని ధర్యాప్తుచేస్తున్నట్లు సంతపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కళ్యాణరాజు తెలిపారు.మృతదేహాన్ని ఫోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.


**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I BODDU SAILAJA** S/o Boddu Varaprasad Rao,14-1, Bhogapuram, Gundugolanu, West Godavari District, Andhra Pradesh. Pin: 534427.Have Changed My Name and Hereafter Shall Be known as Boddu Lydia. Do here by solemnly declare that I Have Embraced Christianity and Renounced Hinduism with effect from **22-10-2012.**

**(Ro.No.2517)**

★ **I KANDRATHI PENCHALAIAH** S/o Ramanaiah, 26-1-148, Gayathri Nagar, Nellore,Andhra Pradesh. Pin:524001. Have Changed My Name And Hereafter Shall Be known as Kandrathi Syam Paul. Do here by solemnly declare that I Have Embraced Christianity and Renounced Hinduism with effect from **16-05-2008.**

**(Ro.No.2523)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## అక్రమగ్రావెల్ తరలింపుపై అధికారులకు ఫిర్యాదు

**బుచ్చి ఏప్రిల్ 18 ప్రభాతవార్త** అనుమతులు లేకుండా పరిమితులకు మించి కోట్ల రూపాయాలు అక్రమగ్రావిల్ తరలిపోతుందని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్,ఉపాధ్యాక్షులు సుదీర్‌బద్దెపూడి జనసైనికులు తహసిల్దారు సుధీర్‌కుమార్‌కి,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.నగరపాలక పంచాయితీ పరిధిలో హెవీ వాహనాలు తిరుగుతున్నందు వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని వారు ఆందోళన వ్యక్తి చేశారు.కెజిఎప్ గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని వారు ఫిర్యాదు చేశారు.

## బాలబాలికలకు స్టేషనరీ పంపిణీ



**బిట్రగుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంప్‌లో భాగంగా మంగళవారం కొండబిట్రగుంట గిరిజన కాలనీలోని బాలబాలికలకు నోటు పుస్తకాలు, స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎన్.కిరణ్‌కుమార్, వై.కిరణ్ కుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేటలో జగనన్న నీవే నమ్మకం కార్యక్రమం



**బిట్రగుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట 1వ సచివాలయ పరిధిలో జగనన్న నీవే నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వైసిపి నేత గందూరు శ్రీనివాసులు, వార్డు సభ్యులు బొంతా సుధీర్, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అందుతున్న పథకాలు, ప్రభుత్వ పనితీరుపై సర్వే నిర్వహించి ఇళ్లకు స్టిక్కర్లను అంటించారు.

## అవినీతి అక్రమాలు చేసి మాపై విమర్శలా



**కోవూరు, ఏప్రిల్ 18ప్రభాతవార్త:** గ్రామంలో అవినీతి అక్రమాలుచేసి గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజల చేత తిరస్కరించబడి ఓటమి పాలై ఇంట్లో కూర్చున్న తిరుమూరు అశోక్‌రెడ్డి ప్రస్తుతం ఎన్నికల సీజన్ వస్తుందనే సరికి ఉనికి కాపాడుకునేందుకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న మాపై విమర్శలు చేయడం మంచిది కాదని పోతిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీవాణి తెలిపారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలోని స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం కోవూరులో జరిగిన ఓ కార్యక్రమంలో తమ నాయకులపైనా, ఎమ్మెల్యేపైనా, మండల కన్వీనర్ సుబ్బారెడ్డిపైనా వారు ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. జేసీబీల దగ్గర, ట్రాక్టర్ల దగ్గర మండల కన్వీనర్ డబ్బులు తీసుకున్నాడని విమర్శించడం ఎంతవరకు సబబన్నారు. ఈ విషయాన్ని వారు నిరూపిస్తానని సవాల్ విసిరారు. కేవలం వారి ఉనికిని కాపాడుకునేందుకే ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, అశోక్‌రెడ్డిలు తమపై విమర్శలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిపై వారు ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలే వారికి బుదిన చెబుతారన్నారు. మండల కన్వీనర్ సుబ్బారెడ్డి మట్లాడుతూ వారు సర్పంచ్‌గా పరిపాలన సాగిస్తున్న సమయంలో మొత్తం అవినీతి మయమేనని ఇప్పటికైనా వారు పద్ధతిగా మాట్లాడాలని హితవు చెప్పారు. అవినీతి అక్రమాలు చేసిన వారు గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తున్న తమపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. వైసీపీ నాయకుడు జానా గౌడ్ మాట్లాడుతూ అశోక్‌రెడ్డి కుటుంబం సర్పంచ్‌గా ఉన్న సమయంలో ముంబై జాతీయ రహదారిలో పేదల ఇళ్లు కూల్చేస్తే ఆ రబ్బిష్ అంతా ఆయన లేఅవుట్‌కు తోలుకోలేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా పెన్నానదికి అక్రమంగా రహదారి వేసి ఇసుక తరలించలేదా అని ప్రశిననంచారు. ఆయన ఫ్యాక్టరీలో వందలాది టిప్పర్లే ఇసుక నిల్వ ఉందని, అది అక్రమంగా తోలింది కాదా అని ప్రశ్నించారు. కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకే విమర్శలు చేస్తున్నారు తప్ప తమను గానీ ఎమ్మెల్యేను గానీ , తమ నాయకులను గానీ విమర్శించే స్థాయి వారికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు మోషా, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మాజీ సర్పంచ్ పుల్లయ్య, వైసీపీ నాయకులు గురవయ్య, జ్యోతి, సుజని ఉన్నారు.

## ఉపాధి హామీ నిధులు దారి మళ్లిస్తున్నారు




**కోవూరు, ఏప్రిల్ 18ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉపాధి హామీ పనుల నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెద్దబ్బయ్య విమర్శించారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో మంగళవారం వామపక్ష పార్టీలు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు ఆశించిన మేర ఉపాధి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న వేసవి పనిదినాల్లో రెండు పూట్ల మస్టర్ విధానాన్ని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకలు శేషయ్య, రమణయ్య, బాబు, బుజ్జయ్య, యస్థాని, మున్వర్, వెంకటేష్, సురేష్, పెంచలమ్మ, హాసీనా, తదితరులు ఉన్నారు.

## కావలి విష్ణాలయంలో శ్రీ రామానుజ జయంతి ఉత్సవాలు

కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త కావలి పట్టణంలో శ్రీ లక్ష్మీకాంత స్వామి(విష్ణాలయం) ఆలయ ఆవరణలో శ్రీ రామానుజా జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 26వ తేది వరకు జరుగుతాయని కావలి ఉదయవర్ల ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21వ తేది ఢిల్లీ విజయం (గ్రామోత్సవం), 23వ తేది తిరుమంత్రం వెదజల్లుట, 25వ తేది శాత్తుమురై (గ్రామోత్సవం), 26వ తేది అన్నదానం, వసంతోత్సవ ప్రత్యేక వేడుకలు జరుగుతాయని భక్తులు పాల్గొని రామానుజాచార్యుల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## తహసీల్దార్‌తో ఆలయ చైర్మన్ భేటీ



**కోవూరు, ఏప్రిల్ 18ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజను కార్యాలయంలో కలిసి ఆలయ అభివృద్ధిపై చర్చించారు. చీమకుర్తి నుంచి ఆలయ అభివృద్ధికి దాతల సహకారంతో గ్రానైట్ తెప్పించుకుంటున్నామని , ఇందుకు అవసరమైన పత్రాలను ఇవ్వాలని ఆయన తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగపర్చుకోవాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగపర్చుకోవాలని కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం మండల జెసిఎస్ కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్, మాకు నమ్మకం నీవే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. గృహ యజమానుల అనుమతితో స్టిక్కర్లను అంటించారు. ఏవైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగనగారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు వుంటే ప్రజలు మా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి తెలియజేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మరలా ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాళెం సర్పంచ్ కటికాల సురేష్, ఉపసర్పంచ్ కోసూరి తిరుపతిస్వామి, ఎయంసి డైరెక్టర్ కోసూరి శేఖర్, స్థానిక నాయకులు గొల్ల శ్రీనివాసులు, సర్వేపల్లి సుధాకర్, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి




**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీలు చేస్తున్న పోరాటాలలో ప్రజలు పాల్గొని మద్దతు ఇవ్వాలని కావలి వామపక్ష పార్టీల నేతలు కోరారు. కావలి పట్టణ వెంగళరావునగర్ 22వ వార్డులో పాత మసీదు, నవవికాస్ సెంటర్లలో మంగళవారం సిపిఐ, సిపియం ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు పసుపులేటి పెంచలయ్య, వెంగళ్‌రావు, పసుపులేటి పెంచల నరసింహం, బోగిశెట్టి కృష్ణయ్య, చెన్నయ్య, అన్వర్‌బాషా, సిఐటియు నేత వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరరావు, ప్రభాకర్, తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమలన్ని కార్పొరేటర్లకు దారాదత్తం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య లౌకితత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను ఈ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఒకే దేశం,ఒకే భాష,ఒకేమతం అంటూ పాలన చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. ఆంధ్రరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ మద్దతుతో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రతిఘటించాలన్నారు. రానున్న ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని ప్రజలు గద్దెదించాలని కోరారు.

## ప్రమాదంలో వెన్నుపూస దెబ్బతిన్న తన కుమారుడ్ని ఆదుకోవాలి




**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** చేతికందివచ్చిన మగ బిడ్డ రోడ్డు ప్రమాదంలో చిక్కుకొని వెన్నుపూస దెబ్బతిని మంచానికే పరిమితమయ్యాడని దాతలు తన కుమారుడి వైద్యానికి సహకరించాలని బాధితుడు గుర్రంకొండ వినీత్ తల్లి చామంతి వేడుకుంటోంది. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె కన్నీటిపర్యంతమై తన కుమారుడ్ని ఆదుకోవాలని దాతల్ని అభ్యర్థిస్తుంది. కావలి ముసునూరు ఫ్యాక్టరీ కాలనీలో నివసిస్తున్న గుర్రంకొండ సాగర్, చామంతిల కుమారుడు గుర్రంకొండ వినీత్ 2022 అక్టోబరు 16వ తేదిన కోవూరుపల్లి వద్ద జరిగిన యాక్సిడెంట్‌లో వెన్నుపూస దెబ్బతినింది. దీంతో ఆమె దాతల్ని వైద్య సహాయం అందించాలని కోరుతోంది. చెన్నై విజయ హాస్పిటల్, గ్లోబల్ హాస్పిటల్‌లలో వినీత్ ఆరోగ్యం కోసం చాలా ఖర్చు చేశామని ఆమె వాపోయింది. అయినా తన కుమారుడు కోలుకోలేదన్నారు. ఉన్న ఇల్లు కూడా అమ్మేశామన్నారు. ఇంట్లోనే ట్రీట్‌మెంట్ జరుగుతుందన్నారు. నిత్యం డ్రస్సింగ్ చేస్తున్నామన్నారు. ఇక ఖర్చు పెట్టే పరిస్థితులలో లేమన్నారు. దాతలు ముందుకు వచ్చి వైద్యానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలనే వారు 7981375857 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. కుమారుడి ఫోటోను విడుదల చేశారు. ఈ సమావేశంలో సుకన్య, సుజాత, కళావతి, హసీనాలు పాల్గొని మాట్లాడారు.

## 23న కోడూరు గురుకుల కళాశాలలో 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలు

**తోటపల్లి గూడూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త** మండలంలోని కోడూరు బిఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో 23న 5వ తరగతి మరియు ఇంటర్‌మొదటి సంవత్సరంలో ప్రవేశానికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తెలిపారు. 5వతరగతి ప్రవేవ పరీక్ష ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షమధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4:30వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరైయ్యేవారు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రనికి హ్యాజరుకావాలని కోరారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రీవెన్స్‌సెల్ నేత తలమంచి



**నెల్లూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు, వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి తోటపల్లి గూడూరు మండలం కోవెరపాలెం గ్రామ సర్పంచ్ మండల సచివాలయాల కమిటి కన్వీ నర్ తలమంచి సురేంద్రబాబు నెల్లూరు జిల్లా పోలీస్ సూపర్డెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుమలేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందిచి అభినందించారు.

## ఫ్లెక్సీ ఏర్పాటులో అభ్యంతరాలు కలుగజేస్తే ఊరుకునేదిలేదు



**జలదంకి,ఏప్రేల్18,ప్రభాతవార్త:**మండల కేంద్రమైన జలదంకిలో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం సందర్భంగ వై.సి.పి మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటుచేస్తే అదే గ్రామానికి చెందిన దేవరపల్లి మధు అనేవ్యక్తి ఫోన్‌చేశారన్నారు. అభ్యంతరాలు అడ్డంకులు కలుగజేస్తే ఊరుకునేదిలేదని మండల సచివాలయాల కన్వీనర్,మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి ఇందిరమ్మ హెచ్చరించారు.జలదంకిలోని బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగ శుభాకాంక్షలు తెలియజేయాలనే ఉద్దేశ్యంలో మండల కన్వీనర్ హోదాలో జనార్ధనరెడ్డి ఫ్లెక్సి కట్టారని పండగలు,పర్వదినాలలో ఫ్లెక్సీలు కట్టుకోవడంలో ఎవరికైనా స్వేఛ్ఛ వుందని ఎవరు ఎన్నైనా కట్టుకోవచ్చన్నారు.అంతేతప్ప ఫోనుచేసి బెదిరిస్తే తాటాకు చప్పుళ్ళకు ఎవరు భయపడడన్నారు.దమ్ము,ధైర్యం వుంటే బస్టాంటు సెంటర్‌లోనే వుంటామని ఏదైనా తేల్చుకోవాలంటే తామూ సిద్దమేనని ఆమె హెచ్చరించారు.ఇకనైనా అభ్యంతరాలు చెప్పేవాళ్ళు ఇటువంటి నీచసంస్కృతి,పద్దతులు మానుకోవాలని ఆమె హితవుపలికారు.ఈసమావేశంలో ఆమె అనుచరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పారవ విజేతలకు బహుమతులు

**వింజమూరు,ఏప్రిల్18ప్రభాతవార్త:** వింజమూరు మండల విద్యావనరుల కేంద్రంలో మండల స్థాయిలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభాపారవ పరిక్షలు నిర్వహించారు. ఈపరిక్షలకు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వింజమూరు లోని బిసి కాలనీ విద్యార్థి కె.నవదీప్‌రాజు ప్రథమ బహుమతి, సి.హెచ్.శశికళ ద్వితీయ బహుమతి , బి.దేవీమనోహరి వింజమూరు మెయిన్ పాఠశాల విద్యార్థులు విజేతలయ్యారు. 20మంది విద్యార్థిని, విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ సి.హెచ్.మాలకొండలరావ్,ఉపాధ్యాయులు రాము, కల్పన, ఎమ్మార్సీ సిబ్బంది మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన జడ్పీటిసి సభ్యులు



**నెల్లూరు,ఏప్రిల్18ప్రభాతవార్త:** వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డిలు జిల్లా ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డిని మంగళవారం కలిశారు. నెల్లూరుజిల్లా నూతన ఎస్పీగా తిరుమలేశ్వర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. ఎస్పీని కలిసిన గణపం, మలిరెడ్డిలు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా గణపం మాట్లాడుతూ తిరుమలేశ్వర్‌రెడ్డి ఎక్కడ విధులు నిర్వహించినా శాంతిభద్రతలను కంటికి రెప్పలా కాపాడుతూ సమర్ధవంతమైన పోలీస్ అధికారిగా పేరు ప్రఖ్యాతలు గడించారని కొనియాడారు. అలాంటి మంచి వ్యక్తి మనకు పోలీస్ అధికారిగా నియమితులు కావడం హర్షణీయమన్నారు.

## మాజీ ఎంపిటిసి సభ్యురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**వింజమూరు, ఏప్రిల్18ప్రభాతవార్త:** మండలంలోని వింజమూరు సిద్ధార్థనగర్ కాలనీకి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు భర్త చీదర్ల మాల్యాద్రి అనారోగ్యంతో కొద్దిరోజులుగా ఇంటివద్దనే ఉంటున్నాడు. మంగళవారం వింజమూరుకు జగనన్నే మా నమ్మకం కార్యక్రమానికి వచ్చిన వంటేరు వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి స్థానిక జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి చీదర్ల మాల్యాద్రి అనారోగ్యం గురించి తీసుకెళ్ళారు. స్పందించిన వంటేరు తక్షణ సాయం కింద 20వేల రూపాయలను అందజేశారు. ఈసందర్భంగా వంటేరు మాట్లాడుతూ మాల్యాద్రి ఆరోగ్యపరిస్థితిపై స్థానిక జడ్పీటిసి సభ్యుల సూచనమేరకు వైద్య, ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మరింత ఆర్థికసాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాదులోని ప్రముఖ హాస్పిటల్లో వైద్యపరిక్షలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగిరమణయ్య, గణపం రమేష్‌రెడ్డి, అనిమిరెడ్డి , సోషల్‌మీడియా నియోజకవర్గ కన్వీనర్ అంకినపల్లి నర్శింహారెడ్డి, వింజమూరు కన్వీనర్లు శివారెడ్డి, జిలానీ, సాంబయ్యతదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**వింజమూరు, ఏప్రిల్18ప్రభాతవార్త:** రానున్న వేసవికాలంలో తరచూ సంభవించే అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని స్థానిక అగ్నిమాపక కేంద్ర ఇన్‌చార్జ్ అధికారి జయరామయ్య పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అగ్నిమాక వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు 101, 08629 249101 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఒ



**ఉదయగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని చిన్నచెరువు పనులను ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ పరిశీలించారు. ఉపాధీ కూలీలు కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. ఉపాధీ కూలి వేతనం పెరిగినందున ఉపాధీ కూలీలను కూడా పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటలకు పని ప్రారంభంచి 11 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఉపాధీ పనులు జరిగే ప్రదేశాలలో త్రాగునీరు,నీడ వుండే విధంగాచూసుకోవాలని సిబ్బందికి తెలిపారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు గాజుల ఇమ్రాన్ పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ ప్రాణం కాపాడిన సన్‌షైన్ హాస్పటల్ డాక్టర్ స్రవంతిరెడ్డి





**బుచ్చి ఏప్రిల్ 18 ప్రభాతవార్త** ఎనిమిది నెలల గర్భవతి ఉన్నపళంగా అనారోగ్యానికి గురి కాగా ఎంతో రిస్క్ తీసుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని సన్‌షైన్ హాస్పటల్ డాక్టర్ స్రవంతి గైనికాలజిస్టు రెడ్డి,చిన్నపిల్లల డాక్టర్ సుబ్బారెడ్డి వారిద్దరిని కాపాడారు. సంగం మండలం దువ్వూరు గ్రామానికి చెందిన అర్చన అనే గర్భిని గత 8 నెలల నుండి నెల్లూరులోని ఒ మల్టిస్పెషాల్టి హాస్పటల్‌లో చికిత్స తీసుకుంటున్నింది.ఆమె పరిస్థితి గమ నించిన అక్కడి డాక్టర్లు ఇది రిస్క్‌తో కూడినదని ఇంటికి పంపించి వేశారు. ఇంటికి వచ్చిన రెండు రోజుల తరువాత ఆమెకు బిపిపెరిగి పోయి,కడుపు బిగపట్టేసింది.వెంటనే అదిగమనించిన అర్చన తల్లి బుచ్చిలో అదునాతన పరికరాలతో నూతనంగా ఏర్పాటు చేసి వున్న సన్‌షైన్ హాస్పటల్‌కి తీసుకొని రాగా అప్పటికే అర్చనా పరిస్థితి ఇబ్బంది కరంగా ఉంది. డాక్టర్ స్రవంతిరెడ్డి ఆమెను పరిశీలించి అర్చనకు ఉమ్మనీరు లేదు.బిపి పెరిగిపోయివుంది.బిడ్డ ఎదుగుదల లేదు,కిడ్ని సమస్య వల్ల బిడ్డకు సరిగా అక్సిజన్ అందడంలదు. ఇది రిస్క్‌తో కూడినదని అర్చన తల్లికి తెలియజేశారు. అయినప్పటికి ఏలాగైనా తల్లిబిడ్డను కాపాడాలని చాలంజ్‌గా తీసుకోన్నారు. గర్భిని అర్చన హాస్పటల్‌కు వచ్చినప్పుడు బిపి 150 నుండి 160 ఉంది. కిడ్నికి గాయం అయివుంది .రక్తంలో కణాలు తగ్గిఉన్నాయి.వెంటనే నెల్లూరు నుండి మరో డాక్టర్‌ని పిలిపించి వారిని సహాయంగా తీసుకొని డెలివిరి చేయడం జరిగిందని డాక్టర్ స్రవంతి తెలిపారు.ఎంతో రిస్క్‌తీసుకొని కాన్పు చేయడం జరిగిందని అన్నారు.బిడ్డ పుట్టినప్పుడు 1.5 కిలోల మాత్రమే ఉంది.వెంటనే సన్‌షైన్ చిన్న పిల్లల డాక్టర్ సుబ్బారెడ్డి పుట్టిన బిడ్డకు వైద్యం చేశారు.ప్రస్తుతం బేబి కూడా ఆరోగ్యంగా ఉంది.ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు.అర్చన తల్లి బేబి తనబిడ్డను కాపాడాని డాక్టర్లకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.

## కడనూతలలో వివాహిత ఆత్మహత్య



**బిట్రగుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన పైడి ప్రియాంక(25) సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివాహిత మృతి చెందిన వా ర్త తెలుసుకున్న పోలీసులు కావలి రూరల్ సిఐ రాజేష్‌కు సమాచారం అందించడంతో మృతదేహాన్ని మంగళవారం కావలి ఏరియా వైద్యశాలకు శవ పరీక్ష నిమిత్తం తరలించారు. మృతురాలుకు ఆరు, నాలుగు సంవత్సరాలు కలిగిన ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఈ విషయమై బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మిని వివరణ కోరగా మృతురాలికి సంబంధించి వస్తున్న మృతికి దారితీసిన పరిసతులపై వివిధ కోణాలలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు.

## చంద్రబాబు, పవన్‌లు ఇరువురు సర్కస్ బఫూన్లు



**కోవూరు, ఏప్రిల్ 18ప్రభాతవార్త :** రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి సర్కస్ బఫూన్‌లైన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు లేదని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. కోవూరు పంచాయతీ పరిధిలోని రామనాథపురం, విఘ్నేశ్వరపురం, చుండుగుంట, తూర్పు అరుంధతివాడ తదితర ప్రాంతాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ముఖ్యమంత్రి మానసపుత్రిక అన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల పాలనలో రెండు లక్షల కోట్ల మేర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వినూత్న పథకాలనుప్రవేశపెట్టడమే కాకుండా రైతులకు మేలు చేసే అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కేవలం ప్రతిపక్షాలు తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారే తప్ప మరేమీ లేదన్నారు. ఇప్పటికే ప్రజలు రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని పీఠం ఎక్కించేందుకు నిర్ణయించుకున్నారన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ప్రస్తుతం మరో బఫూన్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నాడని, వారు ఎన్ని పాదయాత్రలు చేసినా ప్రజలు ఆ పార్టీని నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి, నేతలు చిరంజీవి, మల్లికార్జున, సచివలయ కన్వీనర్ ప్రసాద్, అంజన్‌రావు, శివకుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, వెంకటేశ్వర్లురెడ్డి, ప్రసాద్, ట్రాన్స్‌కో డీఈ సతీష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోవూరులో ప్రెస్‌క్లబ్‌కు శంకుస్థాపన



**కోవూరు, ఏప్రిల్ 18ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నూతన ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి శంకుస్థాపన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కోవూరులో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి పాత్రికేయులు కృషి చేస్తున్నా అది నెరవేరలేదన్నారు. ప్రస్తుతం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో నెరవేరిందన్నారు. ఈ ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 1.50 లక్షల నిధులను అందజేయడం జరిగిందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మంచి మనస్సుతో చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. తన తండ్రి దివంగత నేత శ్రీనివాసులురెడ్డి ఆశయాలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఈ ప్రెస్‌క్లబ్‌కు నిధులు అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం కోవూరు జర్నలిస్టు అసోసియేషన్ ద్వారా కోవూరు ఎమ్మెల్యేకు 300 నోట్‌బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి,ఉన్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఇరవై ఐదోవ డివిజను, బుజబుజనెల్లూరులోని మస్జిద్-ఏ-హుజూర్ మస్జిద్‌లో మంగళవారం జరిగిన ఇఫ్తార్ విందులో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి.నరసింహ, మైనార్టీ నాయకులు షంషుద్దీన్, గిరి, షబ్బీర్, ఇర్షాద్, నవీద్, మహబూబ్‌బాషా, రసూల్, రఫీ నరేష్‌యాదవ్, బ్రహ్మారెడ్డి, నగళ్ళ.రామకృష్ణయాదవ్, అశోక్, మస్తాన్, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడుతో పాఠశాలల్లో ఊహించని అభివృద్ధి



**పాటూరు( కోవూరు,) ఏప్రిల్ 18ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు పథకం ద్వారా ఊహించని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పాటూరులోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం 63 లక్షల నిధులతో నిర్మాణాలు చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఘననీయమైన మార్పు వచ్చిందన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టి విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పేరుతో 8 రకాల వస్తువులను అందిస్తున్నారన్నారు. దీంతో పాటు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అమ్మఒడి కూడా అందజేస్తున్నారన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ సాయిలక్ష్మి, సర్పంచ్ శ్రీదేవి, నేతలు కె. మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఎసీస ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్, హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లునాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైసీపీ బీసీలను మోసం చేస్తోంది

**నెల్లూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయిందని, బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి వారి అభ్యున్నతికి నిరోధశక్తిగా వైసీపీ పార్టీ తయారైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్, బీసీ సాధికార సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ కొండూరు.పాల్‌శెట్టిలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చెంచలబాబుయాదవ్, పాల్‌శెట్టిలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బుధవారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరుగుతున్న బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ రౌండ్‌టేబుల్ సమావేశానికి అఖిలపక్ష నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, మాజీమంత్రులు యనమల.రామకృష్ణుడు, కొల్లు.రవీంద్ర, కాలువ.శ్రీనివాసులు, ప్రధాన అతిధులుగా పాల్గొంటారన్నారు. జరిగే సమావేశంలో బీసీలపై జరుగుతున్న దాడులు, మోసాలను ప్రజలకు తెలియచేసేందుకు దోహదపడుతుందన్నారు. బీసీలపై జరుగుతున్న మోసాలపై చర్చలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ సమావేశానికి నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## కాలేయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**నెల్లూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త-వైద్యం** దేహంలోని ప్రధానమైన అవయవాల్లో అతి సంక్లిష్టమైన అవయవాల్లో కాలేయ గ్రంధని దానిపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గ్యాస్ట్రోఎంట్రాలజీ, లాప్రోస్కోపిక్ వైద్యుడు వరప్రసాదరావు పేర్కొ న్నారు. మంగళవారం మెడికవర్ ఆసుపత్రిలో ప్రపంచ కాలేయ దినో త్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేయం జీర్ణవ్యవస్థ, రోగని రోధక శక్తి వంటి వాటికి దోహదం చేస్తుందన్నారు. శరీరంలోని అన్ని అవయవాలు ముఖ్యమైనవేనని అయితే వాటికి భిన్నమైనది కాలేయ మన్నారు. అన్ని అవయవాల వలన ఏమైనా శరీరంలో ఇబ్బందులు ఉంటే వెంటనే తెలుస్తాయని, కాలేయం మాత్రం పూర్తిగా చెడిపోయే వరకు ఎలాంటి సంకేతాలు ఇవ్వదన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని కాలేయంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కాలేయ సంబంధిత వ్యాధులు భారతదేశంలో మరణాలకు అత్యంత సాధారణ కారణం అవు తుందన్నారు. కాళ్ళు, చీలమండలంలో వాపు, ఆకలిలేక పోవడం, వికారం, వాంతులు, జ్వరం, కామెర్లు, కడుపునొప్పి, మూత్రం రంగులో మార్పు, పొట్ట చుట్టూ దురద, ఎరుపు చర్మం, మలంలో రక్తం మొదలైనవి కాలేయవ్యాధి లక్షణాలుగా గుర్తించవచ్చన్నారు. అలాంటి లక్షణాలు ఉంటే తక్షణమే వైద్యుడ్ని సంప్రదించాల న్నారు. మద్యం, పొగాకు, గుట్కాలను మానేయాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. అలాగే హెపటైటిస్-బి, సి వంటి వైరల్ ఇన్ఫెక్షన్ కూడా లివర్ సమస్యలు కారణం అవుతుందన్నారు.

## కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 20న ఇఫ్తార్ విందు

నెల్లూరు అర్బన్,ఏప్రిల్18,ప్రభాతవార్త పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ,నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఇఫ్తార్ విందు ఈ నెల 20న సాయంత్రం 6గంటలకు మాగుంట లేఔట్‌లోని అనిల్ గార్డెన్స్‌లోనిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముస్లిం మైనారిటీలు సోదరులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొనవలసిందింగా కోరారు.

## రానున్న ఎన్నికల్లో వైసీపీని ఆశీర్వదించండి



**నెల్లూరు సిటీ,ఏప్రిల్18,ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో వైసీపీని ఆశీర్వదించి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యేఅనిల్ కుమార్‌యాదవ్ ప్రజలను కోరారు.నెల్లూరు సిటీ 7వ డివిజన్ లక్ష్మీపురం,చుండూరు వారి వీధి తదితర ప్రాంతాల్లో గడపగడపకు మనప్రభుత్వం 107వ రోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక నేతలతో కలిసి పర్యటించారు.ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ నిత్యం నేతలు,అధికారులు,వాలంటీర్లు సంబంధిత వార్డులలో పర్యటించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజల ఇబ్బందులను పట్టించుకోని వారు సైతం ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రచారానికి సిద్ధమవుటం హాస్యాస్పదంగా ఉందన్నారు.తమకోసం అండగా ఎవరు ఉంటారో అలోచించాలని ప్రజలకు సూచించారు.తాను ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన నిలిచానని గుర్తుచేశారు.వ్యాపారస్తులు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని తెలిపారు.అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రజలు తనకు మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి,ఇతర వైసీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగ్ని ప్రమాదాలపై విద్యార్ధులకు అవగాహన



**రాపూరు, ఏప్రిల్18 ప్రభాతవార్త** ఆగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్ధులకు రాపూరు ఆగ్నిమాపక సిబ్బందిఅవగాహనా కల్పించారు. జాతియ ఆగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా సోమవారం రాపూరులోని గుడ్‌షపర్డ్‌ఇంగ్లీషు మీడియం పాఠాశాలలో ఆగ్ని మాపక శాఖాధికారి కుప్పయ్య ఆధ్వర్యంలో ఈ అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా గ్యాస్ స్టవ్ ప్రమాదవశాత్తు మంటలు ఎత్తుకున్నప్పుడు, విద్యుత్ షార్ట్ షర్క్యూట్ జరిగినపుడు ఎవిదంగామంటలను ఆదుపు చేయాలన్న విషయాలపై సిబ్బంది డెమో ద్వారా విద్యార్ధులకు వివరించారు. ఈకార్యక్రమంలో రాపూరు ఆగ్నిమాపక సిబ్బంది, గుడ్‌షపర్డ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు తదితరులున్నారు.

## సంక్షేమ సారధికి ప్రజా ఆశీస్సులు అందించాలి



**వింజమూరు, ఏప్రిల్18ప్రభాతవార్త:**రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధితో ఎన్నో పేదల కుటుంబాల్లో వెలుగులు విరజి మ్ముతున్నాయని కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని సిద్ధార్థనగర్‌లో జగనన్న నువ్వే మానమ్మకం కార్యక్రమానికి హాజరై గడపగడపకు తిరిగారు. ప్రతి ఇంట్లోని వారిని పలుకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లోనివారికి ఫోన్‌ద్వారా కాల్‌చేసి వారి మద్ధతును తీసుకుంటున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ జగనన్న అందిస్తున్న సంక్షేమ ఫలాలతో ఆర్థికపరిపుష్టిని కలిగి ఉన్నారన్నారు. కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలను అందిస్తు న్నారన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, మాజీ మండల కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, అనిమిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయరామయ్య, లక్ష్మీనారాయణ, చెన్నయ్య, సోషల్‌మీడియా ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ అంకినపల్లి నర్శింహారెడ్డి, శివారెడ్డి, సాంబయ్య, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు సోసైటీ ఆధ్యక్షునిగా వేణుగోపాల్ రెడ్డి



**రాపూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** రాపూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సోసైటీ), త్రిమెన్ కమిటీలో ఛైర్మన్‌గా వేపినాపి గ్రామానికి చెందిన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి సోమవారం సాయంత్రం పదవీ భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ పదవిని అలంకారంలా కాకుండా భాద్యతతో పనిచేసి సోసైటీని అభివృద్ధి చేస్తానన్నారు. రైతులకుసకాలంలో రుణాలు అందజేస్తామని, నష్టాలలో వున్న సోసైటీని లాభాల బాటలో పరుగులు పెట్టించడం జరుగుతుందనిచెప్పారు. ఆయనతో పాటు త్రీమెన్ కమిటీలో మెంబర్లుగా గిలకపాడు గ్రామానికి చెందిన కేతా చిన వెంకురెడ్డి,రామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మతకాల పెంచలయ్యలు భాద్యతలు స్వీకరించారు. భాద్యతలు స్వీకరించిన నూతనకమిటీకి మండల జెసఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురువైసిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సిఇఒ ఎస్.పెంచల నరసింహంతో పాటు సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చిరెడ్డి, డమ్మాయి రమణయ్య,మాజీ సర్పంచ్‌పి. వెంకటసుబ్బయ్య, నాయకులు ఏటూరు మురళీమోహన్ రెడ్డి, నాగా ప్రకాష్ రెడ్డి, గుండు రాఘవయ్య, పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు వున్నారు.

## గుండెవ్యాధికి కిమ్స్‌లో అరుదైన చికిత్స




**నెల్లూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త-వైద్యం** గుండెకు సంబంధించిన రక్తనాళం రెండో దఫా సైతం 90శాతం మూసుకునిపోయిన నేపథ్యంలో ఓ యువకునికి స్టంట్ వేయకుండా నెల్లూరులో తొలిసారిగా అత్యంత నూతన చికిత్సా విధానం ఓసీటీ పరికరం ద్వారా అరుదైన చికిత్స చేశామని కిమ్స్ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని దర్గామిట్టలోని కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్థానిక డైకస్‌రోడ్డులో నివాసం ఉంటున్న 26 ఏళ్ళ యువకుడు బెంగుళూరులో ఉద్యోగం చేస్తూ ఉన్నాడన్నారు. అక్కడ ఉండగానే మే నెలలో 2022లో గుండె నొప్పిరాగా బెంగుళూరులోని కార్పొరేట్ ఆసుపత్రిలో పీటీసీఏ ద్వారా స్టంట్ వేయించుకున్నాడని తెలిపారు. ఈ ఏడాదిలో గత మార్చి నెల 16న మరలా గుండె నొప్పి రాగా బెంగుళూరులో తొలిసారి చికిత్స చేయించుకున్న ఆసుపత్రికి వెళ్లగా రక్తనాళంలో పేరుకుపోయిన ఏస్పిరేషన్ పద్ధతి ద్వారా కొవ్వు పదార్థాన్ని తొలగించారన్నారు. అయితే ఆ యువకుడు నెల్లూరు వచ్చిన సందర్భంగా ఒక దఫా పరీక్ష చేయించుకునేందుకు కిమ్స్ ఆసుపత్రికి ఈనెల 10న వచ్చాడన్నారు. తాము యాంజియో పరీక్ష చేసి చూడగా బెంగుళూరులో వైద్యం చేసిన రక్తనాళం లోపలి పైభాగంలో 30శాతం మళ్ళీ మూసుకుపోయిందన్నారు. ఇలా ఎందుకు జరిగిందో తెలుసుకునేందుకు డ్రాగన్ ఫ్లై ఆప్టిస్ కిట్ అనే పరికరం ద్వారా స్కాన్ చేసి రక్తనాళం మూసుకుని పోవడానికి కారణం తెలుసుకున్నామన్నారు. దీంతో తమ వైద్యుల బృందం డ్రగ్ కోటెడ్ బెలూన్‌ను రక్తనాళంలోనికి ఓసీటీ పరికరం ద్వారా పంపి రక్తనాళం పూర్తిగా తెరచుకుని రక్తప్రసరణ జరిగేటట్లు చేశామన్నారు. ఐసీయులో ఉంచి పరిశీలించామని, అతనికి ఇక రక్త ప్రసరణ నాళం మూసుకునిపోయే పరిస్థితి రాదన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న అత్యంత ఖరీదైన ఓసీటీ పరికరం దేశంలో కేవలం 4శాతం కార్పొరేట్ ఆసుపత్రిలలోనే ఉన్నాయన్నారు. అరుదైన, క్లిష్టమైన ప్రొసీజర్‌ను నిర్వహించిన డాక్టర్‌ల బృందాన్ని డాక్టర్ శ్రీనివాసరాజును ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరినాయుడు అభినందించాడు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏవీ.రెడ్డి, సాహెబ్‌పీరా, నాగరాజు, అడ్మినిస్ట్రేషన్ ఏవో రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సుచేతనగర్‌లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి



**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** కావలి పట్టణ 31వ వార్డు సుచేతనగర్‌లో ప్రజలు తాగునీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు నీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. మంగళవారం మాలేపాటి టిడిపి నేతలతో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ పాలన వైఫల్యాలపై అవగాహన కల్పించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వార్డులో వున్న సమస్యల్ని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. 31వ వార్డు సుచేతనగర్‌లో తాగునీటి సమస్యతో పాటు రోడ్డు సౌకర్యం కూడా లేదన్నారు. ప్రజల సమక్షంలో మున్సిపల్ అధికారులతో మాలేపాటి మాట్లాడారు.ఈ వార్డులో సమస్యల్ని పరిష్కరించాలని కోరారు.సుచేతనగర్‌లో రిపేరులో వున్న బోరు, కొళాయిల్ని తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని మాలేపాటి హామీ ఇచ్చారు. వైసిపి నాలుగేళ్ళ పాలనలో అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ దోచుకోవడంలోనే వైసిపి నేతలు పోటీలు పడుతున్నారన్నారు. ఎక్కడా రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో చేసిన అభివృద్దే తప్ప వైసిపి పాలనలో తట్ట మట్టి వేసిన పాపానపోలేదన్నారు. వీధి దీపాలు కూడా వేయలేదన్నారు. ఈ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, మంచాల ప్రసాద్, మక్కిన హరిబాబు, మల్లికార్జున, మనోహర్, గొర్రెపాటి శోభన్, వెంగయ్య, చల్లా వెంకటేశ్వర్లు, వర్దినేని భాస్కర్, కూరపాటి మాల్యాద్రి, నలమోతు శ్రీనివాసులు, హరీష్, గొట్టిపాటి రాము, లింగంగుంట మస్తానయ్య, కంకణాల కృష్ణమూర్తి, మాలకొండయ్య, కంచర్ల పుల్లయ్య, నరేంద్ర, అల్లూరయ్య, టిడిపి మహిళా నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.